## అధ్యాయము 7

# అర్పణలను గూర్చి అదనపు నిర్దేశములు (కొనసాగింపు)

గుడారాలలో సమర్పించబడిన అమర్పణల యొక్క మరొక వరుస క్రమంలో, 6:8లో మొదలైన అంశం లేవియకాండము 7 కొనసాగిస్తుంది. యాజకుల యొక్క హక్కులు మరియు బాధ్యతలు 6:8-7:36లో నొక్కి చెప్పబడ్డాయి. దహనబలులు (6:8-13), ధాన్య నైవేద్యములు (6:14-23), మరియు పపపరిహారార్థ బలులు (6:24-30) యొక్క సమాచారాన్ని అనుసరిస్తూ, 7వ అధ్యాయం అపరాధ పరిహారార్థ బలులు (7:1-7) మరియు సమాధానార్థమైన బలుల (7:11-36) గురించి తదుపరి సూచనలు ఇస్తుంది. అర్పించబడిన బలుల నుండి యాజకుడు పొందుకొనే ఆహారం మీదే ప్రధాన ప్రాధాన్యత ఉంచబడినది. యాజకుల చేత, అదే విధముగా మిగిలిన దేవుని ప్రజల చేత ఏమి తినాలో మరియు ఏమి తినకూడదో అది వివరిస్తుంది. అధ్యాయం 7లోని ముప్పది ఎనిమిది వచనములలో దాదాపు ఇరువది వచనములు ఏదో విధంగా ఈ అంశమును గూర్చి వివరిస్తుంది. యాజకులు మరియు ఇతర ఇశ్రాయేలీయుల చేత తినబడే ఆహారము గురించి దేవుని యొక్క ఆందోళన పాత నిబంధన అంతటిలో కనబడుతుంది, కానీ క్రైస్తవులు పాత నిబంధన యొక్క ఆహార నియమాలకు ఇక మీదట కట్టుబడిలేరని క్రొత్త నిబంధన స్పష్టము చేస్తుంది. అపొస్తలుల కార్యములు 10:9-16లో దేవుడు దర్శనములో పేతురుకు దీనిని చూపించాడు. పౌలు " ఆ అబద్దికులు, వాత వేయబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేధించుచు, సత్యవిషయమై అనుభవజ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించిపుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పు చుందురు" (1 తిమోతి 4:3) అను దానికి విరుద్ధముగా హెచ్చరించెను.

### అపరాధపరిహారార్థ బలులు: యాజకుల బాధ్యత (7:1-7)

**1అపరాధపరిహారార్థబలి అతిపరిశుద్ధము. దాని గూర్చిన విధి యేదనగా 2దహనబలి పశువులను వధించుచోట అపరధపరిహారార్థబలిరూపమైన పశువులను వధింపవలెను. బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. 3దానిలో నుండి దాని క్రొవ్వంతటిని, అనగా దాని క్రొవ్విన తోకను దాని ఆంత్రములలోని క్రొవ్వును 4రెండు మూత్ర గ్రంథులను**

**డొక్కలపైనున్న క్రొవ్వును మూత్ర గ్రంథులమీది క్రొవ్వును కాలేజముమీది వపను తీసి దాని నంతయు అర్పింపవలెను. [5]యాజకుడు యెహోవాకు హోమముగా బలిపీఠముమీద వాటిని దహింపవలెను; అది అపరాధపరిహారార్థబలి; యాజకులలో ప్రతి మగవాడు దానిని తినవలెను; [6]అది అతిపరిశుద్ధము, పరిశుద్ధస్థలములో దానిని తినవలెను. [7]పాపపరిహారార్థబలిని గూర్చిగాని అపరాధపరిహారార్థబలిని గూర్చిగాని విధి యొక్కటే. ఆ బలిద్రవ్యము దానివలన ప్రాయశ్చిత్తము చేయు యాజకుని దగును.**

అధ్యాయము 5:14-6:7లో చర్చించబడిన అపరాధపరిహారార్థ బలిని గురించి దేవుని యొక్క అదనపు సూచనలతో మొదలవుతుంది. మునుపటి రెండు అధ్యాయాలలో, యాజకుడు ఏ విధముగా అపరాధపరిహారార్థ బలిని సమర్పించాలో కొంచెం చెప్పబడి ఉంది. దీనికి విరుద్ధముగా, ఇక్కడ ఇవ్వబడిన వివరణాత్మక సూచనలు ఈ అర్పణ నిర్వహణకు మార్గదర్శకతను అందిస్తాయి. అర్పణ యొక్క అనేక అంశాలు గుర్తించదగినవి.

**వచనము 1.** మొదటిగా, అది **అతి పరిశుద్ధమైనది.** ఈ వ్యక్తీకరణ ఇతర బలులకు కూడా వర్తించబడింది. అది "అతిపరిశుద్ధమైనందు" వలన, "పరిశుద్ధ స్థలములోనే" దానిని తినవలెను (7:6).

**వచనములు 2-5.** రెండవదిగా, అది దహన బలిగా అదే **స్థలములో వధించబడినది** (7:2). ఇతర బలుల వలె దీని క్రొవ్వు భాగములను యెహోవాకు హోమముగా బలిపీఠముమీద వచ్చు పొగలో వాటిని అర్పణగా దహింపవలెను (7:3-5).

మూడవదిగా, పాపపరిహారార్థబలి వలె కాకుండా, బలి పశువు యొక్క రక్తమును బలిపీఠము యొక్క కొమ్ములమీద ఉంచకూడదు. బదులుగా, **అపరాధపరిహారార్థ బలి** పశువు యొక్క రక్తమును **బలిపీఠముచుట్టు** ప్రోక్షింపవలెను (7:2).

**వచనము 6.** చివరిగా, బలిపీఠంపై దహింపబడని పశువు యొక్క భాగమును **యాజకులు** తినవలెను. వాస్తవానికి, ఈ వాక్యభాగము దేవుని సూచనలలో ఇవ్వబడని వివరాలను వెల్లడిస్తుంది: బలి పశువు యొక్క యాజకుని భాగము - బలిని జరిగించిన యాజకునికి మాత్రమే తినుటకు అందుబాటులో లేదు గాని - యాజకులలో **ప్రతి మగవాడు** దానిని తినవలెను.[1] దీనిని **పరిశుద్ధ స్థలములో** మాత్రమే జరిగించవలెను ఎందుకనగా అపరాధపరిహరార్థబలి **అతిపరిశుద్ధమైనది** (7:1 చూడండి). ఈ వచనంలో చెప్పబడిన "పరిశుద్ధ స్థలము" అనునది నిస్సందేహముగా ప్రత్యక్షపు గుడారమును సూచిస్తుంది; యాజకులు అపరాధపరిహారార్థబలి యొక్క తమ భాగమును ప్రత్యక్షపు గుడారము యొక్క ఆవరణములో తినవలెను.

**వచనము 7.** దేవుడు అప్పుడు ఈ అదనపు సమాచారమును అందించెను: **పాపపరిహారార్థబలిని గూర్చిగాని అపరాధపరిహారార్థబలిని గూర్చిగాని విధి యొక్కటే.** ముందు చెప్పబడిన విధముగా, ఈ రెండు విధములైన బలులు దగ్గర సంబంధము కలిగియుండాలని ఈ పదాలు సూచిస్తున్నాయి. సాధారణంగా మాట్లాడుతూ, పాపపరిహరార్థపుబలిని గూర్చిన నియమాలు అపరాధపరిహారార్థబలులకు కూడా వర్తించును అని యెహోవా చెప్పుచున్నాడు. అందువలన, అపరాధపరిహారార్థబలులను గూర్చి వివరించిన భాగములలో జవాబులు ఇయ్యని అపరాధపరిహారార్థబలిని గూర్చి

ఎవరికైనా ప్రశ్నలు ఉంటే, ఆ ప్రశ్నను గూర్చి యెహోవా ఏమి చెప్పెనో అని పాపపరిహారార్థబలులను గూర్చిన వివరణలో చూడవచ్చు. పాపపరిహారార్థబలులను గూర్చిన వివరణలు అపరాధపరిహారార్థబలులకు కూడా నిజమవుతాయి.

## యాజకుల బాధ్యతపైనున్న రెండు అనుబంధాలు (7:8-10)

హెచ్చరిక లేకుండా, అపరాధపరిహారార్థబలి నుండి దహన బలికి మరియు ధాన్య నైవేద్యమునకు అప్పుడు దృష్టి కేంద్రీకరించబడినది. ఎందుకు? స్పష్టంగా, ఎందుకనగా అపరాధపరిహారార్థబలిని గూర్చిన చివరి వాక్యం ఆ అర్పణ యొక్క యాజకుని భాగమును గూర్చి మాట్లాడుతుంది. అప్పుడు, యెహోవా అపరాధపరిహారార్థబలిని గూర్చిన ఆయన సూచనలకు ఈ సమయములో రెండు అనుబంధాలను సూచించుట అనునది న్యాయమైనదే. అవి రెండు ఇతర బలులలో యాజకుని యొక్క భాగమును గూర్చి మాట్లాడుతున్నవి.

### అనుబంధం 1:

### దహనబలులలో యాజకుల యొక్క భాగము (7:8)

**8ఒకడు తెచ్చిన దహనబలిని ఏ యాజకుడు అర్పించునో ఆ యాజకుడు అర్పించిన దహనబలిపశువు చర్మము అతనిది; అది అతనిదగును.**

**వచనము 8. దహనబలి**, ఇతర బలులవలె కాకుండా, బలిపీఠంపై మొత్తం దహించబడవలెను. అందువలన, ఒక దహనబలిగా ఎవరైనా ఒక జంతువును తెచ్చినప్పుడు దానిలోనుండి యాజకుడు ఏమి పొందడని ఒకడు ముగించవచ్చు. అయితే, ఆ బలినుండి యాజకుడు ఏదో ఒకటి పొందును: బలిపశువు యొక్క **చర్మము.** పశువును అర్పించక ముందు చర్మమును దానినుండి తీసివేయవలెను.

### అనుబంధము 2:

### ధాన్య నైవేద్యములోని యాజకుల యొక్క భాగము (7:9, 10)

**9పొయ్యిమీద వండిన ప్రతి నైవేద్యమును, కుండలోనేగాని పెనముమీదనేగాని కాల్చినది యావత్తును, దానిని అర్పించిన యాజకునిది, అది అతనిదగును. అది నూనెకలిసినదేగాని 10పొడిదేగాని మీ నైవేద్యములన్నిటిలోని అహరోను సంతతివారు సమముగా పంచుకొనవలెను.**

**వచనములు 9, 10.** ప్రతి అర్పణ యొక్క చేరెడు "జ్ఞాపకార్థ భాగమే" అగ్నిలో కాల్చబడవలెను, అని ధాన్య నైవేద్య అర్పణలను గూర్చిన ముందు సూచనలు చెప్పుచున్నాయి, అయితే వాటియొక్క మిగతా భాగము యాజకులకు చెందుతుంది (2:2, 3, 9, 10, 16). ఈ శాసనం ఆ నియమాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు **ధాన్య**

**నైవేద్యము** యొక్క యాజకుని భాగము యాజకులందరూ **(అందరూ సమానంగా)** పంచుకొనవలెనని కూడా ఇది పేర్కొంది. అర్పణ అర్పించునప్పుడు దానిని జరిగించిన యాజకుడు మాత్రమే అది తినకూడదు.

బలులు అనునవి బలులు అర్పించే వ్యక్తు(ల) మీద దేవుని యొక్క ఇష్టత కన్నా ఎక్కువ దానిని ఉద్దేశించినవి అని ఈ నియమాలు సూచిస్తున్నాయి. బలుల వ్యవస్థ అంత యాజక తెగకు మద్దతు ఇవ్వాలనే ఒక ఉద్దేశాన్ని కలిగి ఉన్నది. కానానులో ఇశ్రాయేలీయులు స్థిరపడినప్పుడు లేవీ (యాజకులతో సహా) గోత్రము వారు భూమిని పొందుకోలేదు, అయినప్పటికీ వారు చుట్టూ పచ్చికబయళ్ళతో ఉన్న నలువది ఎనిమిది నగరములను వారు పొందుకున్నారు (యెహో. 21:1-42). ప్రాథమికముగా, వారి జీవనోపాధి దశమభాగములు మరియు అర్పణములు తెచ్చే ప్రజల నుండి వచ్చినది. మరియొక మాటలో చెప్పాలంటే, ఇశ్రాయేలీయులలో మిగిలిన వారి మీద వారు ఆధారపడేవారు. దేవుని ప్రజలు వారి అర్పణలు తెచ్చుటలో విఫలమైతే, లేదా ఏ కారణము చేతనైనను ఆ అర్పణల యొక్క భాగములను యాజకులు పొందకుండా దూరమైతే, దేవునికి మనుష్యునికి మధ్యవర్తిగా ఉన్న యాజకులు తమా పాత్రలను వహించలేరు. దాని ఫలితంగా, యెహోవా నుండి ఇశ్రాయేలీయులు తొలగింపబడతారు. అందువలన దేవుని ప్రజలచే తేబడిన అర్పణలలో యాజకులు వారి భాగమును స్వీకరించుట అనునది ముఖ్యమైనది.[2]

## సమాధానార్థమైన బలులు: యాజకుల యొక్క బాధ్య (7:11-36)

ప్రత్యక్షపు గుడారములో అర్పించవలసిన బలులను గూర్చిన రెండవ భాగము యొక్క వివరణలలో (6:8లో మొదలైన), చర్చించబడవలసిన అయిదులో సమాధానార్థమైన బలియే చివరది (మొదటి భాగములో అది మూడవది).

### ఉపోద్ఘాతం (7:11)

**11ఒకడు యెహోవాకు అర్పింపవలసిన సమాధానబలిని గూర్చిన విధి యేదనగా.**

**వచనము 11.** ఈ వాక్యభాగములో . . . **సమాధానార్థమైన బలి యొక్క విధి** అనునది ముఖ్యముగా యాజకులు ఏమి పొందుకున్నారో మరియు వారు (మరియు ఇతరులు) ఏమి తినాలో, ఏమి తినకూడదో అనువాటిని సూచిస్తుంది.

### మూడు రకములైన సమాధానార్థమైన బలులు (7:12-18)

**12వాడు కృతజ్ఞతార్పణముగా దాని నర్పించునప్పుడు తన కృతజ్ఞతార్పణ రూపమైన బలిగాక నూనెతో కలిసినవియు పొంగనివియునైన పలచని అప్పడములను, నూనె కలిపి కాల్చిన గోధుమపిండి వంటలను అర్పింపవలెను. 13ఆ పిండివంటలేకాక సమాధానబలి రూపమైన కృతజ్ఞతా బలి ద్రవ్యములో పులిసిన రొట్టెను అర్పణముగ అర్పింపవలెను. 14మరియు ఆ అర్పణములలో ప్రతి దానిలోనుండి ఒకదాని యెహోవాకు**

**ప్రతిష్ఠార్పణముగా అర్పింపవలెను. అది సమాధానబలి పశురక్తమును ప్రోక్షించిన యాజకునిది, అది అతనిదగును. [15]సమాధాన బలిగా తాను అర్పించు కృతజ్ఞతాబలి పశువును అర్పించు దినమే దాని మాంసమును తినవలెను; దానిలోనిది ఏదియు మరునాటికి ఉంచుకొనకూడదు. [16]అతడు అర్పించుబలి మ్రొక్కుబడియేగాని స్వేచ్ఛార్పణయేగాని అయిన యెడల అతడు దాని నర్పించు నాడే తినవలెను. [17]మిగిలినది మరునాడు తినవచ్చును; మూడవనాడు ఆ బలిపశువు మాంసంలో మిగిలినదనిని అగ్నితో కాల్చి వేయవలెను. [18]ఒకడు తన సమాధాన బలి పశువు మాంసములో మూడవనాడు తినినయెడల అది అంగీకరింపబడదు; అది అర్పించినవానికి సమాధానబలిగా ఎంచబడదు; అది హేయము; దాని తినువాడు తన దోషశిక్షను భరించును.**

సమాధానార్థమైన బలులు మొదలవుతుండగా ఉన్న సూచనలకు సంబంధించి, అలాంటి అర్పణలు మూడు రకాలని చదువరి మొదటసారిగా నేర్చుకుంటాడు: కృతజ్ఞతార్పణ, ప్రతిష్ఠార్పణ, స్వేచ్ఛార్పణలు. Eugene E. Carpenter వీటిని ఈ క్రింది విధంగా వివరించాడు: (1) కృతజ్ఞతార్పణ అనునది "విడుదల కొరకు మరియు దయచేయబడిన ఆశీర్వాదాల కొరకు" కృతజ్ఞతను తెలుపుట అనుదానిని వ్యక్తీకరిస్తుంది. అది "పూర్వపు వాగ్దానముతో లేదా మ్రొక్కుబడితో" అనుబంధించి లేదు. (2) "మొరపెట్టినప్పుడు చేయు మ్రొక్కుబడి తరువాత దీవెన లేదా విడుదల వచ్చినప్పుడు" ప్రతిష్ఠార్పణ అనునది చేయబడుతుంది. (3) స్వేచ్ఛార్పణ అనునది "దేవుని పట్ల తమకున్న సాధారణమైన కృతజ్ఞతను చెల్లించుటకు సంతోషముతో చేయబడుతుంది. దానికి ప్రత్యేకముగా విడుదల లేదా దీవెన పేర్కొనబడలేదు."[3]

**వచనములు 12-15.** సమాధానార్థమైన బలులను గూర్చిన సూచనలు మొట్టమొదటిగా **కృతజ్ఞతార్పణలతో** వ్యవహరిస్తుంది. ఈ సూచనల యొక్క పని అనునది అలాంటి అర్పణను ఎలా అర్పించాలి అనుదాని గురించి మరింత సమాచారం అందిస్తుంది. (1) అనేక రూపాలలో ఒక రూపముగా అర్పించబడిన ధాన్య నైవేద్యముతో కలిపి పశు బలిని అర్పించవలెను. **నూనెతో కలిసినవియు పొంగనివియునైన పిండి వంటలను, నూనె పూసినవియు పొంగనివియునైన పలచని అప్పడములను, నూనె కలిపి కాల్చిన గోధుమపిండి వంటలను పులిసిన రొట్టెతో** పాటు బలిని అర్పించువాడు అర్పింపవలెను (7:12, 13). (3) ఆరాధికుడు తెచ్చిన వాటిలో భాగమును - **ఆ అర్పణములలో ప్రతిదానిలోనుండి**[4] - ఒకదాని యెహోవాకు ఒక **కానుకగా** లేదా "ప్రతిష్ఠార్పణముగా" అర్పింపవలెను (KJV).[5] అది **యాజకునికి** ఇయ్యబడును (7:14). (3) అర్పించువానికి చెందిన **కృతజ్ఞతార్పణగా** తేబడిన బలి పశువు యొక్క భాగమును జంతువును బలి అర్పించిన అదే **దినము** దానిని **తినవలెను** (7:15).

ఎందుకు? ఒక సాధ్యత ఏమనగా "దానము చేయాలనే ఆశ కలిగిన మరియు అతిథిని సత్కరించాలనే ఆశ కలిగిన ఆత్మను ప్రోత్సహించుట, స్నేహితులను లేదా చుట్టుప్రక్కవారిని ప్రత్యేకముగా బీదలను మరియు అవసరతలో ఉన్న వారిని ఈ సంతోష సందర్భములో పాలుపంచుకొనుటకు ఆహ్వానించుట" (ద్వితీ. 12:12) అనునది ఈ అవసరం యొక్క ఉద్దేశము.[6]

**వచనములు 16-18. ప్రతిష్ఠార్పణ** మరియు **స్వేచ్ఛార్పణ** కొరకు, అదే నియమాలు స్పష్టముగా అన్వయించబడినాయి. ఒక మినహాయింపు ఏమనగా బలిలోని బలి అర్పించువాని భాగమును (అదే) దినమున తినవలెను, ఒకవేళ మాంసములో కొంత మిగిలినట్లైతే, దాని కొరకు అనుసరించవలసిన నియమం ఉంచబడినది. అది సంభవిస్తే, దానిని **తరువాత దినమున** తినవచ్చును (7:16). అయితే, రెండవ దినము తరువాత ఏదైనా మిగిలి ఉంటే, **మూడవ దినము** తినుటకు బదులు దానిని అగ్నిలో **కాల్చివేయవలెను** (7:17). ఎవరైనను అటువంటి బలి యొక్క మాంసమును **మూడవ దినమున** తినినట్లైతే ఆ బలి నుండి వారు ఏ **ప్రయోజనము**ను పొందరు. వాస్తవముగా, ఒక వ్యక్తి మిగిలిన మాంసమును తినినట్లైతే అది దేవునికి **కోపము పుట్టిస్తుంది** మరియు అది పాపముగా పరిగణించబడుతుంది (7:18).

## యాజకుల కొరకు ప్రతికూల శాసనాలు (7:19-27)

అశుభ్రతకు సంబంధించిన నిషేధాలు (7:19-21)

**19అపవిత్రమైన దేనికైనను తగిలిన మాంసమును తినకూడదు; అగ్నితో దానిని కాల్చివేయవలెను; మాంసము విషమైతే పవిత్రులందరు మాంసమును తినవచ్చును గాని 20ఒకడు తనకు అపవిత్రత కలిగియుండగా యెహోవాకు అర్పించు సమాధానబలి పశువు మంసములో కొంచెమైనను తినినయెడల వాడు ప్రజలలోనుండి కొట్టివేయబడును. 21ఎవడు మనుష్యుల అపవిత్రతనేగాని అపవిత్రమైన జంతువునేగని యే అపవిత్రమైనా వస్తువునేగాని తాకి యెహోవాకు అర్పించు సమాధానబలి పశువు మాంసమును తినునో వాడు ప్రజలలోనుండి కొట్టివేయబడును.**

సమాధానార్థమైన అర్పణగా అర్పించిన మాంసమును తినడంలో జాప్యము చేయుట యొక్క ప్రతికూల పరిణామాలు చెప్పిన తరువాత, సందేశము ఇతర నిషేధాలకు దారితీస్తుంది. మొదటిగా, అశుభ్రత మాంసమును తినుటకు ఎలా సంబంధించి ఉందో యెహోవాకు చెప్పుటకు ఏదో ఉన్నది.

**వచనము 19.** అపవిత్రతకు సమాధానార్థమైన బలులతో ఉన్న సంబంధము యొక్క చర్చ సాధారణ వాస్తవము యొక్క రెండు వాక్యములతో మొదలవుతుంది. (1) **శరీరము**, లేదా మాంసము, **ఏదైనా అపవిత్రమైన** దానిని తాకినట్లైతే దానిని **తినకూడదు**. ఎందుకు? ఎందుకనగా అపవిత్రమైన దానిని తాకడం ద్వారా, అది అపవిత్రము అయినది. (మరియు దానిని తినువారిని అపవిత్రముగా చేస్తుంది). కాబట్టి, అటువంటి మాంసము **అగ్నితో కాల్చివేయబడవలెను**. (2) ఇతర మాంసము **పవిత్రమైన** ఎవరిచేతనైనను తినబడవచ్చును - అది ఏమనగా, అపవిత్రమైన దానివలన కలుషితము కాని ఎవరి చేతనైనను.

**వచనము 20.** సమాదానార్థమైన బలిగా అర్పించబడిన మాంసము తినుటకు ఈ నియమాలు వర్తిస్తాయి. మొదటిగా, సాధారణమైన నియమము పేర్కొనబడినది: **యెహోవాకు అర్పించు సమాధానబలి పశువు మంసములో కొంచెమైనను** అపవిత్రమైన

ఏ ఒక్కరూ తినలేరు. ఒకవేళ సమాధానార్థమైన అర్పణ యొక్క మాంసము అందుబాటులో ఉండినట్లైతే, ఒక అపవిత్రమైన వ్యక్తి దానిలోనిది తినలేడు. ఒకవేళ అతడు చేసినట్లైతే, అతడు **అతని ప్రజలలో నుండి కొట్టివేయబడును**!

**వచనము 21.** ఈ **వాస్తవము** రెండవ నియమమునకు దారితీస్తుంది: ఎవరైనను దేనినైనను తాకినయెడల వారు **అపవిత్రముగా** పరిగణించబడతారు - అపవిత్రమైన వస్తువు **మనిషి, జంతువు,** లేదా **అసహ్యమైనది** అయినాగానీ[7] - అందుచేత అపవిత్రమై మరియు **సమాధానార్థమైన అర్పణల** యొక్క మాంసమును తినుటకు నిషేధించబడినది. అతని అపవిత్ర స్థితిలో అతడు బలిపశువు యొక్క మాంసమును తినినట్లైతే, అతడు **అతని ప్రజలలో నుండి కొట్టివేయబడవలెను**!

క్రొవ్వు మరియు రక్తమునకు సంబంధించిన నిషేధములు (7:22-27)

**22మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 23నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము ఎద్దుదేగాని గొర్రెదేగాని మేకదేగని దేని క్రొవ్వును మీరు తినకూడదు. 24చచ్చినదాని క్రొవ్వును చీల్చిన దాని క్రొవ్వును ఏ పనికైనను వినియోగపరచవచ్చును గాని దానినేమత్రమును తినకూడదు. 25ఏలయనగా మనుష్యులు యెహోవాకు హోమముగా అర్పించు జంతువులలో దేని క్రొవ్వునైనను తినినవాడు తన ప్రజలలోనుండి కొట్టివేయబడును. 26మరియు పక్షిదేగాని జంతువుదేగాని యే రక్తమును మీ నివాసములన్నిటిలో తినకూడదు. 27ఎవడు రక్తము తినునో వాడు తన ప్రజలలోనుండి కొట్టివేయబడును.**

ఇతర నిషేధములు 7:22-27లో జత చేయబడియున్నవి. సమాధానార్థమైన బలికి ఇవి అన్వయించబడినవి, కానీ ఇశ్రాయేలీయుల యొక్క అనుదిన ఆహారమునకు కూడా అది సంబంధించి ఉంది.

**వచనములు 22-27.** మరొకమారు, **యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను** (7:22), మరియు అతడు మాంసమును తినుటకు సంబంధించిన రెండు కార్యములను ప్రక్కన పెట్టెను. మొదటిగా, దేవుని యొక్క ప్రజలు జంతువుల యొక్క క్రొవ్వును తినుటకు కాదు. ఈ నియమము వారు వధించిన, తనకు తానుగా చనిపోయిన, లేదా అడవి జంతువులచే చంపబడిన ఏ జంతువునకైనను అన్వయించబడినది (7:23, 24). ఈ సాధారణ నియమము బలిపశువుల మాంసమునకు అన్వయించబడినప్పుడు (స్పష్టముగా, 3వ అధ్యాయములో సమాధానార్థమైన అర్పాణగా బలియైన జంతువులు), పరిణామాలు మృతమైనవి: బలియైన జంతువు యొక్క **క్రొవ్వును తినినవాడు అతని ప్రజలలోనుండి కొట్టివేయబడవలెను** (7:25)!

రెండవదిగా, **రక్తము**ను తినుటను దేవుడు నిషేధించాడు, నోవహు దినములలో ఇచ్చిన నియమమును పునఃప్రకటన చేశాడు (ఆది. 9:4). ఈ నిషేధం పవిత్ర స్థలమునకు మాత్రమే పరిమితమైనది కాదు. బదులుగా, దాని విశ్వజనీయత **మీ నివాసములన్నిటిలో** అను వాక్యముచేత తెలియపరచబడినది, అనగా నియమము ఏ సందర్భములోనైనా మరియు ప్రతీ స్థలమునకు అన్వయించబడినది (7:26). ఒకవేళ

ఒకడు దేవునికి అర్పించిన జంతువు యొక్క క్రొవ్వును తినినట్లైతే మరియు ఏ సందర్భములోనైనను **రక్తమును** తినినట్లైతే, అతడు **అతని ప్రజలలో నుండి కొట్టివేయబడవలెను** (7:27)!

"అతని ప్రజలలో నుండి కొట్టివేయబడుట" అను పరిభాష వివిధ పద్ధతులలో అనువదించబడినది. కొంతమంది వ్యాఖ్యాతలు ముప్పు ఇశ్రాయేలీయులచే బహిష్కరించబడిన వ్యక్తి యొక్క ఉనికిని సూచిస్తుంది అని నమ్ముతారు. మరికొందరు అది చంపబడినవానిని సూచించినట్లుగా చూస్తారు (మరణశిక్ష). ఇంకా కొందరు దేవుడు అకాల మరణమును తెచ్చుట ద్వారా ఈ శిక్షను చేసాడని అనుకుంటారు. తుది వీక్షణ ఏమిటంటే "కొట్టివేయబడుట" అనగా దేవుడు ఒకని యొక్క వంశమును తుడిచివేస్తాడు. మొదటి వీక్షణ సందర్భమునకు ఉత్తమముగా సరిపోయేటట్టు కనబడుతుంది.

## యాజకులకు అనుకూలమైన నిబంధనలు (7:28-36)

ప్రతికూల శాసనములనుండి, యాజకుల కొరకు దేవుడు కొన్ని అనుకూలమైన నిబంధనలకు మారాడు.

సమాధానార్థమైన బలులలో యాజకుల యొక్క భాగము (7:28-34)

**28మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 29నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము ఎవడు యెహోవాకు సమాధానబలి ద్రవ్యములను తెచ్చునో వాడు ఆ ద్రవ్యములలో నుండి తాను అర్పించునది యెహోవా సన్నిధికి తేవలెను. 30అతడు తన చేతులలోనే హోమద్రవ్యములు, అనగా బోరమీది క్రొవ్వును తేవలెను. యెహోవా సన్నిధిని అల్లాడింపబడు అర్పణముగా దానిని అల్లడించుటకు బోరతో దానిని తేవలెను. 31యాజకుడు బలిపీఠముమీద ఆ క్రొవ్వును దహింపవలెను గాని, బోర అహరోనుకు అతని సంతతివారికిని చెందును. 32సమాధానబలిపశువులో నుండి ప్రతిష్ఠార్పణముగా యాజకునికి కుడి జబ్బనియ్యవలెను. 33అహరోను సంతతివరిలో ఎవడు సమాధానబలియగు పశువురక్తమును క్రొవ్వును అర్పించునో కుడిజబ్బ వానిదగును. 34ఏలయనగా ఇశ్రాయేలీయుల యొద్దనుండి, అనగా వారి సమాధానబలి ద్రవ్యములలో నుండి అల్లాడించిన బోరను ప్రతిష్ఠితమైన జబ్బను తీసుకొని, నిత్యమైన కట్టడచొప్పున యాజకుడైన అహరోనుకును అతని సంతతివారికిని ఇచ్చియున్నాను.**

యెహోవా యొద్దకు తేబడిన సమాధానార్థమైన బలి యొక్క భాగము అది తెచ్చినవానిచేత తినబడవలెనని నియమము ముందుగానే పేర్కొనింది (7:15-18). సమాధానార్థమైన బలి యొక్క భాగము (పాపపరిహారార్థ బలి యొక్క భాగము మరియు అపరాధపరిహారార్థ బలి యొక్క భాగము వలె) నిజానికి బలిపీఠము మీద బలిపశువును పెట్టిన యాజకునికి చెందుతుంది అని ఇక్కడ స్పష్టము చేయబడినది.

**వచనములు 28-34.** అనుసరించవలసిన పద్ధతి యేదనగా అర్పించేవాడు **బోరతో కూడా క్రొవ్వును తీసుకొని రావలెను.** అప్పుడు బోర **అల్లాడింపబడు అర్పణగా యెహోవా**

**ముందు సమర్పింపబడవలెను**[8] (7:30). స్పష్టముగా, ఒక ఆచారములో దానిని "అల్లాడింపజేయు" లేదా దానిని "ఎత్తిపట్టుకొనే" ఆరాధికుడు అది యెహోవాకు ప్రతిష్ఠించబడినదని సూచిస్తూ ఆ "బోరను" యాజకునికి ఇచ్చేడివాడు, ఎందుకనగా యెహోవాకు ప్రతినిధులైన, యాజకులకు దానిని ఇచ్చేవారు.[9]

అప్పుడు **యాజకుడు బలిపీఠముమీద ఆ క్రొవ్వును** దహింపవలెను కానీ తన స్వంత ఉపయోగము కొరకు **బోరను** ప్రక్కన ఉంచుతారు (7:31). అదనముగా, **ఇశ్రాయేలీయుల యొద్దనుండి** (7:34) **ప్రతిష్ఠార్పణముగా యాజకునికి కుడి జబ్బనియ్యవలెను** (7:32). ఈ పద్ధతిలో, సమాధానర్థముగా తేబడిన పశువు యొక్క "బోర" మరియు "కుడిజబ్బ" యాజకులకు ఇచ్చేడివారు. సమాధాన అర్పణల యొక్క కుడిజబ్బ మరియు బోర అనునవి యాజకులకు **నిత్యము** నిబంధనలలో భాగంగా ఉన్నాయి అనుదాని వక్కాణించుట ద్వార ఈ నియమము ముగుస్తుంది (7:34).

సమాధానబలుల యొక్క యాజకుల భాగము: ఒక సారాంశం (7:35, 36)

**35వారు తనకు యాజకులగునట్లు యెహోవా వారిని చేరదీసిన దినమందు యెహోవాకు అర్పించు హోమద్రవ్యములలోనుండినది అభిషేకమునుబట్టి అహరోనుకును అభిషేకమునుబట్టియే అతని సంతతివారికిని కలిగెను. 36వీటిని ఇశ్రాయేలీయులు వారికియ్యవలెనని యెహోవా వారిని అభిషేకించిన దినమున వారి తరతరములకు నిత్యమైన కట్టడగా నియమించెను.**

ఆయన ఇచ్చిన నియమాలను అదనపు బలముతో నొక్కి చెప్పుట ద్వారా సమాధనబలులను గూర్చిన ఆయన నిబంధనలను యెహోవా పూర్తిచేసెను.

**వచనములు 35, 36.** ఇప్పుడే వివరించిన భాగాలను యాజకులకు (**అహరోను** మరియు **అతని సంతతివారికి**) యెహోవా ఇచ్చెను అని రెండుమారులు ఆయన చెప్పెను, అవి ఇశ్రాయేలీయులు **యెహోవాకు** తెచ్చిన అర్పణలలోనుండి అవి **ప్రతిష్ఠించబడినవని** (అక్షరాలా అర్థం, "అభిషేకము") 7:35లో చెప్పబడింది. **వారు తనకు యాజకులగునట్లు యెహోవా వారిని చేరదీసిన దినమందు** . . . మరియు [దేవుడు] **వారిని అభిషేకించిన దినమందే** ఈ భాగాలు యాజకుల కొరకు ప్రక్కన ఉంచాలి. ఏమనగా, బలులలోని "ప్రతిష్ఠించబడిన," లేదా "అభిషేకించబడిన" భాగములు "అభిషేకించబడిన," లేదా ప్రతిష్ఠించబడిన యాజకులకు మాత్రమే ఇయ్యవలెను. అంతేకాకుండా, ప్రజలు యాజకులకు మద్దతునిచ్చే ఈ నియమాన్ని **తరతరములకు నిత్యమైన కట్టడగా** అన్వయించాలి. యాజకులకు మద్దతునిచ్చుట అనునది చాలా ముఖ్యమైనట్లు యెహోవా దృష్టించెను అని ఈ వాక్యాలు స్పష్టం చేస్తున్నాయి.

7:36లో ఉన్న "నిత్యమైన" అనునది "శాశ్వతమైనది" అని కాదు; కాని, "మిగిలిన యుగం" అని అర్థము - ఏమనగా, మోషే యుగం కొనసాగినంతవరకు - లేదా "[ఇశ్రాయేలీయుల] తరమంతా," ఇశ్రాయేలీయులు దేవుని యొక్క ప్రత్యేక ప్రజలుగా ఉన్నంతవరకు మరియు మోషే ధర్మశాస్త్రం అమలులో ఉన్నంతవరకు.

## సారాంశం (7:37, 38)

**[37-38]ఇది దహనబలినిగూర్చియు అపరాధపరిహారార్థపు నైవేద్యమును గూర్చియు పాపపరిహారార్థబలినిగూర్చియు అపరాధపరిహారార్థబలినిగూర్చియు ప్రతిష్ఠితార్పణమునుగూర్చియు సమాధానబలినిగూర్చియు చేయబడిన విధి ఇశ్రాయేలీయులు యెహోవాకు అర్పణములను తీసికొని రావలెనని సీనాయి అరణ్యములో ఆయన ఆజ్ఞాపించిన దినమున యెహోవా సీనాయి కొండమీద మోషేకు ఆలాగుననే ఆజ్ఞాపించెను.**

7వ అధ్యాయము మరియు ఈ లేవియకాండము యొక్క మొదటి భాగము (అధ్యా. 1-7), ఒక సారాంశ సందేశముతో ముగుస్తుంది.[10]

**వచనము 37, 38.** ఈ మాటలతో, ఇశ్రాయేలీయులు మందసము యొద్ద అర్పించవలసిన బలులను గూర్చి తన ప్రాథమిక ప్రకటనను ముగించినట్లు యెహోవా సూచించాడు. అందుకని, పాఠకుడు ఈ మాటల తరువాత ఒక క్రొత్త విభాగము ప్రారంభం కానుంది అని భావిస్తాడు - మరియు నిజానికి 8వ అధ్యాయముతో ఒక క్రొత్త విభాగము ప్రారంభమైంది.

ఈ సారాంశము 6-7 అధ్యాయములలో వివరించిన అనేక బలుల యొక్క జాబితాను గూర్చి వివరిస్తుంది. ఇది ఒక ఆశ్చర్యాన్ని మాత్రమే కలిగి ఉంది: **అభిషేక అర్పణ** యొక్క చేర్చ అనునది, ఏ అధ్యాయాల సారాంశంలో కూడా ఈ పేరుతో సూచించబడలేదు. 7:37లో "అభిషేక అర్పణ" అనునది ప్రధాన యాజకునిచే మరియు ప్రధాన యాజకుని కొరకు చేయబడిన ధాన్య నైవేద్యమును సూచిస్తుంది (6:19-23).[11]

ఈ విభాగము మొదలైన విధముగానే ముగుస్తుంది, **యెహోవాచే** ఇయ్యబడిన ఆజ్ఞలను ఈ నియమాలను కలిగియుంటుంది (7:38). ప్రారంభమైన వాక్యము "ప్రత్యక్షపు గుడారము" (గుడారము) యొద్ద ఆజ్ఞలు ఇయ్యబడినట్లు పేర్కొనబడినది; **సీనాయి అరణ్యములో** అవి ఇయ్యబడినట్లుగా ముగింపు తెలుపుతుంది, ఇశ్రాయేలీయులు ఈ బలులను అరణ్యములో అర్పించుట ప్రారంభించినట్లు సూచిస్తుంది.

అత్యంత ముఖ్యమైన విషయం చివరిసారి పునరుద్ఘాటించబడింది: **ఇశ్రాయేలీయులు యెహోవాకు [ఈ] అర్పణములను తీసుకొని రావలెనని ఆజ్ఞాపించెను.** ఇవి కేవలం సూచనలు కాదు, ఆజ్ఞలు. ఈ అధ్యాయములు దేవుని ప్రజల యొక్క మతపరమైన జీవితములో ప్రాముఖ్యమైన అంశాలను గూర్చి వివరిస్తాయి.

## అన్వయము

### "అందరు సమానముగా" (7:10)

లేవీయకాండము 7:10లో, ఇలా చదువుతాము, "అది నూనె కలిసినదేగాని పొడిదేగాని మీ నైవేద్యములన్నిటిని అహరోను సంతతివారు సమముగా పంచుకొనవలెను." స్పష్టముగా, యాజకులందరికి ఉద్దేశించబడిన వాటిని కొంతమంది

యాజకులు తమ స్వంతము కొరకు కొంత ఉంచుకొనటను ఈ నియమం నిషేదిస్తుంది.

"ఒకరు అదేవిధంగా మరియొకరు," అను KJVలోని వ్యక్తీకరణ "పురాతన విధంగా చెప్పినటువంటి 'పంచుకోండి మరియు సమముగా పంచుకోండి' అనుదానివలె కనబడుతుంది," అని James Burton Coffman చెప్పారు.[12] ఈ అర్పణలు "అందరు సమముగా" పంచుకొనవలెను అను ఆలోచన ప్రారంభ సంఘము యొక్క క్రియలను మరియు వైఖరిని గుర్తుకు తెస్తుంది:

> విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమష్టిగా ఉంచుకొనిరి (అపొ. 2:44).

> విశ్వసించినవారందరును ఏకహృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు; వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను (అపొ. 4:32).

"అందరు ఒకే విధమైన" వైఖరి కలిగియుండుటకు మనము పోరాడాలి - "అందరు సమిష్టిగా పంచుకునే" అంగీకారాన్ని కలిగియుండాలి. వ్యక్తిగత యాజమాన్య హక్కును బైబిలు సమర్థిస్తుంది, కానీ దేవుని ప్రజలు ఇతరులతో ఉదారంగా పంచుకొనవలెనని కూడా బైబిలు ప్రేరేపిస్తుంది.

## దేవునికి అర్పణలు (అధ్యా. 1-7)

ప్రత్యక్షపు గుడారము యొక్క పని సంపూర్తి చేయబడినప్పుడు, నిర్గమకాండము ఎక్కడ ముగుస్తుందో అక్కడ లేవీయకాండము మొదలవుతుంది. నిర్గమకాండము యొక్క చివరి అధ్యాయములో, ప్రత్యక్షపు గుడారము యొక్క ఏర్పాటును మరియు "యెహోవా తేజస్సు మందిరములో నిండియుండుట" అనుదాని గూర్చి చదువుతాము (నిర్గమ. 40:34). అప్పుడు లేవీయకాండము 1:1-3లో, ఇలా చదువుతాము,

> యెహోవా మోషేను పిలిచి ప్రత్యక్షపు గుడారములోనుండి అతనికీలాగు సెలవిచ్చెను - "నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - మీలో ఎవరైనను ఏహోవకు బలి అర్పించునప్పుడు, గోవులమందలోనుండిగాని గొర్రెల మందలోనుండిగాని మేకల మందలునుండిగాని దానిని తీసికొని రావలెను. అతడు దహనబలిరూపముగా అర్పించునది గోవులలోనిదైనయెడల నిర్దోషమైన మగదానిని తీసికొని రావలెను. తాను యెహోవా సన్నిధిని అంగీకరింపబడునట్లు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకు దానిని తీసికొనిరావలెను.

ప్రత్యక్షపు గుడారము ఏర్పాటు చేసిన తరువాత, ఇశ్రాయేలీయులు అక్కడ చేయవలసిన బలులను గూర్చి సూచనలు ఇచ్చుట అనునది పని యొక్క మొట్టమొదటి క్రమము.

ఈ సమయములో దేవుని ప్రజలు బలులు అర్పించుట మొదలుపెట్టలేదు. బదులుగా, బైబిలు చరిత్ర మొదలైనప్పటినుండి, లేవీయకాండములో చెప్పబడిన వివిధ రకములైన బలులను ప్రజలు అర్పించేవారు.[13] అందువలన, లేవీయకాండము యొక్క మొదటి ఏడు అధ్యాయాలు బలులను గూర్చి ప్రజలకు పరిచయం చేయుటలేదు.

బదులుగా, వారు అర్పిస్తున్న బలులను ప్రత్యక్షపు గుడారము యొక్క సేవలకు సంబంధించి ఎలా చేయాలి అనుదానిని గూర్చి అవి వివరిస్తున్నాయి.

## ఇశ్రాయేలీయుల యొక్క అర్పణలు

లేవీయకాండము 1-7లో ఉన్న, బలులను గూర్చిన మొదటి సూచనలు,[14] ఐదు విధములైన అర్పణలను గూర్చి వ్యవహరిస్తున్నాయి.[15]

*దహన బలులు* (1:1-17; 6:8-13). ఇక్కడ మొదట "దహన బలిని" గూర్చి వివరించబడింది. అర్పించబడే పశువు "గోవులమందలోనుండి" లేదా "గొర్రెల మందలోనుండినదై" యుండవలెను. వేరొక సందర్భంలో, "నిర్దోషమైన మగదానిని" తీసికొని రావలెను. బలి అర్పించేవాడు దానిని ప్రత్యక్షపు గుడారము యొద్దకు తేవలెను, అక్కడ "దహనబలిగా అర్పించు పశువు తలమీద తన చెయ్యినుంచవలెను" (1:4). దానిని వధించి మరియు ముక్కలుగా చేయవలసిన బాధ్యత కూడా అతనికి కలదు. అప్పుడు యాజకుడు ఆ పశువు యొక్క ముక్కలను అగ్నితో ఉన్న బలిపీఠముమీద ఉంచి మరియు దాని రక్తమును బలిపీఠము చుట్టూ ప్రోక్షించవలెను. ప్రత్యామ్నాయంగా, పక్షులను (పావురము లేదా గువ్వ) అర్పించవచ్చు. అవి యాజకులచే (బలిని తెచ్చువానిచే కాదు) చంపబడి మరియు అప్పుడు బలిపీఠంపై బలి అర్పించవలెను (1:15-17). ప్రతి సందర్భములో, దహనబలి "యెహోవాకు ఇంపైన సువాసనగా ఉంటుంది" (1:9, 13, 17) - అది యెహోవాకు ప్రీతికరమైనది అని చెప్పుటకు వేరొక విధము.

ఇతర బలులకన్నా దహనబలి అనునది వ్యత్యాసముగా ఉంటుంది దానిలో పశువు అంతా (లేదా పక్షి) బలిపీఠము యొక్క అగ్నిచే దహింపబడవలెను. ఆరాధికుడు, ఆ పశువు తలపై తన చేతినుంచుటచే తననుతాను దానితో గుర్తించును. దాని యొక్క దహనం బహుశా యెహోవాకు జంతువు యొక్క ప్రతిష్ఠతను చిత్రీకరిస్తుంది మరియు ఆరాధికుని యొక్క దేవుని పట్లనున్న పూర్తి ప్రతిష్ఠతను చిత్రీకరిస్తుంది.

*ధాన్య నైవేద్యములు* (2:1-16; 6:14-23). NASBలోని "నైవేద్యము" అనునది RSVలో "ధాన్య నైవేద్యముగా" అనువదించబడినది. అది నైవేద్యతైలములోనుండియు గోధుమపిండినుండియు చేరెడు పిండిని నూనెను, దాని సాంబ్రాణి, లేదా రొట్టెగా చేయబడిన కేకులను నూనె మరియు సాంబ్రాణితో అర్పించుటను కలిగియుంటుంది. బలి ఏ రూపమును తీసుకున్నప్పటికి, నైవేద్యము యొక్క కొంత భాగము మాత్రమే బలిపీఠంపై యాజకునిచే దహించబడును; మిగిలిన భాగము వారు తినులాగున యాజకునికి ఇయ్యబడును. అలాంటి ప్రతి అర్పణ పులియనిదై యుండవలెను, కానీ ఇశ్రాయేలీయులు దేవునితో చేసిన నిబంధనను జ్ఞాపకము చేసుకొనులాగున దానిని "ఉప్పుతో కూడా చేర్చవలెను." అది బలిపీఠంపై దహించబడినప్పుడు, "యెహోవాకు ఇంపైన సువాసనకు" దారి తీస్తుంది (2:9; 6:15). మొదటి ఫలాలు పండినప్పుడు, ప్రజలు యెహోవాకు నైవేద్యమును తెచ్చేవారు. బహుశా, నైవేద్యాలలో చాలా ఇతర అర్పణలకు సముచ్చయముగా గా చేయబడేవి - ఏమనగా, దహన బలులతోపాటు లేదా సమాధాన బలులతో పాటు వాటిని అర్పించేవారు.

*సమాధాన బలులు* (3:1-17; 7:11-36).[16] "సమాధాన బలులకు" గల పదము హెబ్రీ పదమైన "సమాధానము" שָׁלוֹם (*షాలోం*)తో దగ్గర సంబంధము కలిగియున్నది, మరియు అది ఒకని క్షేమమును సూచిస్తుంది. సమాధాన బలి అనునది గోవులమందలోని లేదా గొర్రెలమందలో నుండి తీసిన పశువుని కలిగియుంటుంది. పశువు ఆడది యైనా లేదా మగదైనా అయ్యుండొచ్చు, కానీ అది "నిర్దోషమైనదై" ఉండవలెను. జంతువు యొక్క అర్పణ కూడా నైవేద్యముతో కూడుకొనియుంటుంది (7:12, 13). పశువు యొక్క కొన్ని అవయవాలు మాత్రమే బలిపీఠంపై యాజకునిచే దహించబడేవి - క్రొవ్వు, మూత్రపిండాలు, మరియు కాలేయం. మరియొక భాగం యాగము అర్పించే యాజకునికి ఇయ్యవలెను, మరియు అతడు అదే దినమున దానిని తినవలసిన అవసరమున్నది. ఆ మాంసములోని మిగిలిన భాగం సమాధాన బలిగా పశువుని తెచ్చిన ఆరాధికునికి వాడు తినులాగున ఇచ్చేవారు (7:15, 16). బలి అనునది యెహోవా, యాజకుడు మరియు ప్రజల మధ్య పంచబడినది కాబట్టి, సమాధాన బలి యొక్క ఉద్దేశ్యము బహుశా దేవునికి మనిషికి మరియు మనిషికి మనిషికి మధ్య సమాధానము జరుపుకొనుటకు మరియు నిర్వహించుటకు అయ్యుండొచ్చు.

మూడు విధములైన సమాధాన బలులు వివరించబడినవి: "కృతజ్ఞతార్పణలు" (7:12), "ప్రతిష్ఠితార్పణములు" (మ్రొక్కుబడి సంపూర్తి చేయుటకు సంబంధించి), మరియు స్వేచ్చార్పణలు (7:16). దహన బలి మరియు నైవేద్యమువలె, సమాధానబలి కూడా "యెహోవాకు ఇంపైన సువాసనకు" దారి తీస్తుంది (3:5).

సమాధానబలి యొక్క ప్రత్యేక లక్షణం ఏమనగా దాని యొక్క సహవాస స్వభావం. పశువు యొక్క భాగము దహించబడిన తరువాత మరియు భాగము యాజకునికి ఇచ్చిన తరువాత, ఆరాధికులు దానిని పంచుకునేవారు, దానిని మనం "సహవాస భోజనం" అని పిలుస్తాము.

*పాప పరిహారార్థ బలులు* (4:1-5:13; 6:24-30).[17] 4వ అధ్యాయములో, నాలుగు ప్రత్యేకమైన పరిస్థితులలో పాప పరిహారార్థ బలులు ఎలా చేయాలో సూచిస్తుంది: (1) ఒకవేళ "అభిషేకించబడిన యాజకుడు పాపము చేసినప్పుడు" (4:3-12); (2) ఒకవేళ "సమాజమంతా" పాపము చేసినప్పుడు (4:13-21); (3) ఒకవేళ "ఒక నాయకుడు పాపము చేస్తే" (4:22-26); (4) ఒకవేళ "సాధారణ ప్రజలలో ఒకరు పాపము చేస్తే" (4:27-35). ఈ అన్ని పరిస్థితులలో పాపపరిహారార్థ బలులు అన్నింటికీ కొన్ని సాధారణమైన విషయాలను కలిగి ఉన్నాయి:

పాపము "పొరబాటున" చేసి యుండవలెను (4:2, 22, 27). పొరబాటున చేసిన పాపమునకు విరుద్ధముగా, ఒకడు "సాహసించి" పాపముచేయును (సంఖ్యా. 15:30). అతడు ఆలాగు చేసినట్లైతే, తన పాపాలను క్షమించుటకు ఏ బలి ఇయ్యబడిలేదు; "తన ప్రజలలో నుండి వాడు కొట్టివేయబడవలెను" (సంఖ్యా. 15:30).

పాపపరిహారార్థబలిగా అర్పించుటకు పశువును ఉపయోగించవలెను. ఆ పశువు "నిర్దోషమైనదై" యుండవలెను (4:3, 23, 28, 32).

పాపము చేసినవాడు దానిని వధించక ముందు పశువు యొక్క తలమీద తన చేతిని ఉంచవలెను (4:4, 24, 29, 33). అలా చేయుట ద్వారా, తన స్థానమును పశువు తీసుకున్నట్లు వాడు సూచించేవాడు.

వధించబడిన బలిపశువు యొక్క రక్తము "మందిరము యొక్క అడ్డతెర యెదుట" (4:6) మరియు, ఒక సందర్భములో, ధూపము యొక్క కొమ్ములమీద (4:7) యాజకునిచే ప్రోక్షింపబడవలెను. ఇతర సందర్భాలలో, దహనబలి అర్పించు బలిపీఠం యొక్క కొమ్ములపై దానిని ఉంచవలెను లేదా దహనబలిపీఠము అడుగున దానిని పోయవలెను.

బలిపశువు యొక్క భాగము బలిపీఠంపై దహింపవలెను; దానిలోని భాగము పాళెము వెలుపల దహింపవలెను; దానిలోని భాగము "పరిశుద్ధ స్థలములో" యాజకుడు తినవలెను (6:26).

బలిని సరిగ్గా అర్పిస్తే, దానిని అర్పించే వ్యక్తి యొక్క పాపాలు క్షమించబడతాయి (4:20, 26, 31, 35).

ఆరాధికుని యొక్క ఆర్థిక స్థోమతను ఆధారం చేసుకుని పాపపరిహారార్థబలి వేర్వేరు బలులకు సదుపాయాన్ని కలిగించినది (5:6-13 చూడండి). సాధారణంగా, ఒక పశువు వధించబడింది. ఒకవేళ ఒకడు ఒక పశువును అర్పించే స్థోమత లేకపోతే, అతడు రెండు పక్షులను అర్పించవచ్చును. ఒకడు రెండు పక్షులను కూడా అర్పించే స్థోమత లేకపోతే, అతడు కొంత పరిమాణములో పిండిని అర్పించవచ్చును.

*అపరాధపరిహారార్థ బలులు* (5:14-6:7; 7:1-7).[18] "అపరాధాపరిహారార్థ బలి" అనునది KJV మరియు NKJVలో "అపరాధ బలి" మరియు REB మరియు NJBలో పరిహారపు బలిగా పిలువబడుతుంది. అపరాధపరిహారార్థబలి అనునది అనేక విధములుగా పాప పరిహారార్థ బలితో పోలిక కలిగి ఉంది. ఉదాహరణకు, పొరపాటున చేసిన పాపములకు మాత్రమే ఇది అర్పించబడుతుంది; పశువులను అర్పించే పద్ధతి అనునది పాపపరిహారర్థపు బలిలో పశువులను అర్పించే విధానముతో పోలిక కలిగి ఉన్నది; మరియు అది దానిని అర్పించిన వ్యక్తి యొక్క క్షమాపణకు దారితీస్తుంది.

ఒక పాపి అతడు చేసిన తప్పులకు నష్టపరిహారము చెల్లించవలెనని అపరాధపరిహారార్థ బలికి సంబంధించిన నియమములు పేర్కొంటున్నాయి (5:16; 6:4 చూడండి). ఈ వాస్తవము పాపపరిహారార్థబలికి మరియు అపరాధపరిహారార్థ బలికి మధ్యనున్న వ్యత్యాసాన్ని సూచిస్తుంది అదేమనగా పాపపరిహారార్థబలి అనునది దేవునికి వ్యతిరేకముగా చేసిన పాపమును - సాధారణముగా దేవుని యొక్క నియమములను అతిక్రమించుటలో పాపము యొక్క ప్రాయశ్చిత్తము కొరకు ఉద్దేశించబడినది. మరియొక వైపు, అపరాధపరిహారార్థబలి అనునది ఇతర వ్యక్తులకు విరోధముగా చేసిన పాపము - అనగా పాపి ఒప్పుకోవలసిన అవసరమున్న మరియు నష్టపరిహారము చెల్లించవలసిన ప్రత్యేక పాపముల యొక్క ప్రాయశ్చిత్తము కొరకు ఉద్దేశించబడినది.

బలి వ్యవస్థ యొక్క సూత్రాలను మనము ఇప్పుడు సారంశ రూపంలో చూద్దాం.

*బలులన్నియు యెహోవాకు ఇయ్యబడినవి.* అందులోని భాగములు తుదకు

యాజకుల చేత లేదా ఆరాధికుని చేత తినబడేవి, కానీ ప్రాథమిక గ్రహీత దేవుడే.

*బలులు అర్పించుట అనునది ముఖ్యమైనది.* ఈ వ్యవస్థను గూర్చిన వివరణకు మరియు క్రమబద్ధీకరణకు ఇచ్చిన స్థలమును బట్టి మనము ఆశ్చర్యపోవచ్చును. అయితే, ఈ విషయము పై వెచ్చించిన సమయం కనీసం ఒక విషయమును నొక్కి చెప్తుంది: అది ముఖ్యమైనదని దేవుడు తలంచెను. అది ఆయనకు ముఖ్యమైనదైతే, ఆయన మొట్టమొదటిగా సూచినలిచ్చిన వానికి అది ముఖ్యమైనది.

*బలులకు సంబంధించిన దేవుని యొక్క సూచనలను పాటించుట కూడా ముఖ్యమైనది.* ఆ ప్రకటన వెనుక ఉన్న కారణము: ఒకవేళ నియమములు అనునవి ముఖ్యమైనవి కాకపోతే లేదా అవసరమైనవి కాకపోతే, వారితో సంభాషించుటకు దేవుడు ఇబ్బందిలోనికి వెళ్ళేవాడు కాదు! ఒకడు మినహాయింపులతో దేవుని యొక్క నియమములను నిర్లక్ష్యము చేయలేడు అని నాదాబు మరియు అబీహు నేర్చుకునారు (10:1-3).

*ఇశ్రాయెలీయులు ఉత్తమమైనది ఇవ్వాలని దేవుడు కోరెను* (1:3, 10; 4:23, 28, 32; 5:15). దేవుడు ఆఖరి ఫలములను కోరలేదు; ఆయన మొదటి ఫలములను కోరాడు. ఆయన గోవులమందలో నుండియు మరితు గొర్రెలమందలో నుండియు ఉత్తమమైనవాటిని కోరాడు, వ్యర్థమైన వాటిని కాదు. ఇశ్రాయేలీయులు అర్పించు పశువులు "లోపము లేనిదై" ఉండవలెను.

*అర్పణలు అనేక ఉద్దేశాల కొరకు పనిచేస్తాయి.* ఇశ్రాయేలీయులు దేవునికి తమ యొక్క కృతజ్ఞతాభావమును వ్యక్తపరచగలరు. వారు ఒకరితో ఒకరు సహవాసమును సృష్టించుకొనగలరు మరియు కలిగియుండగలరు. బలులు యాజకులకు మరియు లెవీయులకు మద్దతునిస్తాయి (2:3, 10; 5:13; 6:16-18; 7:31-36). వారు ఇశ్రాయేలీయులకు వారి పాపములకు క్షమాపణ పొందుటకు దేవుడు అందించిన మార్గము.

*బలియైన పశువుల మీద చేతులు ఉంచుట ద్వారా, ఇశ్రాయేలీయులు ఆ పశువులతో తమ్మును తాము గుర్తించారు.* అందువలన, పశువులకు ఏమి సంభవించిందో అది కొంత ఆరాధకునికి సంబంధించి ఉండుటను సూచిస్తుంది. దహనబలి విషయములో, అగ్నితో పశువును దహించుట దేవునికి ఆరాధికుని యొక్క పూర్తి సమర్పణకు ప్రాతినిథ్యం వహిస్తుంది. పాపపరిహారర్థబలి విషయములో, పాపి యొక్క చేతిని మీద ఉంచుట పశువులోనికి పాపమును బదిలీ చేయుటను తెలియజేయవచ్చును. ఆ సందర్భములో పశువు యొక్క మరణము మరణమునకు అర్హుడైన ఆ పాపి యొక్క మరణమునకు ప్రాతినిథ్యము వహిస్తుంది కానీ పశువు యొక్క రక్తమును చిందించుట ద్వారా తప్పిపోయినది.

*కొన్ని అర్పణలు స్వచ్ఛందంగా ఉన్నప్పుడు, క్షమాపణ పొందుటకు పాపమునకు అర్పణలు అవసరమయ్యాయి.* ఉదాహరణకు, ఒకడు తనకు ఎప్పుడూ ఇష్టమైతే అప్పుడు సమాధానబలులను తేవచ్చును; కానీ ఒకవేళ అతడు పాపము చేసెనని అతనికి తెలిసినట్లైతే, అతడు క్షమాపణ పొందుటకు పాపపరిహారార్థ బలి లేదా అపరాధపరిహారార్థ బలిని తేవలెను.

*ఒకడు ఒక ప్రత్యేకమైన పాపమునకు క్షమాపణ వెతికినట్లైతే ఆ పాపమును*

*ఒప్పుకోవాలి మరియు అతడు క్షమాపణ పొందే ముందు నష్టపరిహారము చెల్లించాలి.* పాపికి అతని వైఖరితో సంబంధము లేకుండా మరియు అతడు ఇతరగా చేసినవాటితో సంబంధము లేకుండా, వ్యవస్థ స్వయంచాలకంగా క్షమాపణను అందించలేదు. వ్యవస్థలో ఒకడు క్షమాపణ పొందుట కొరకు, అతడు అతని పాపమును గురించి తెలుసుకోవాలి; అతడు అతని పాపము కొరకు బాధపడాలి; అతడు అతని పాపమును ఒప్పుకోవాలి; అతడు అతని పాపము కొరకు నష్టపరిహారము చెల్లించాలి; మరియు అతడు అతని పాపము యొక్క ప్రాయశ్చిత్తము కొరకు బలిని తీసుకొనిరావాలి. ఈ రకమైన వ్యవస్థ గర్వమును గాని వేషధారణను గాని ప్రోత్సహించదు; అది నీతిని ప్రోత్సహిస్తుంది.

*మోషే యొక్క బలి వ్యవస్థలో పాపముల యొక్క క్షమాపణ కొరకు రక్తము చిందించబడినది.* పాత నిబంధనలో రక్తము పాపములకు ప్రాయశ్చిత్తమును అందించింది ఎందుకనగా అది బలిపశువు యొక్క జీవితమునకు ప్రాతినిధ్యము వహిస్తున్నది (17:11); పశువు యొక్క జీవితము పాపి యొక్క జీవితమునకు ప్రత్యామ్నాయంగా పనిచేసింది. వాస్తవానికి, సిలువకు మునుపు మరియు సిలువ తరువాత కూడా పాపులను శుద్ధి చెయుగల యేసు క్రీస్తు యొక్క అందరి కొరకు ఒకే సారి చేయబడిన బలియార్పణ యొక్క అసంపూర్ణమైన ప్రతీకగా పాతనిబంధన బలులను మనం అర్థం చేసుకుంటాము.

## నేటి మన అర్పణలు

మోషే ధర్మశాస్త్రంలో ఇవ్వబడిన అర్పణలు మనతో ఏమి చేయాలి? స్పష్టముగా, మోషే ధర్మశాస్త్రము తీసివేసిన నాటనుండి, దాని బలి యొక్క వ్యవస్థ ఇక పని చేయదు. మనము కాదు, కాబట్టి, ఇశ్రాయేలు చేసిన అదే రకమైన అర్పణలు చేయాలి. ముఖ్యంగా, పశువుల యొక్క రక్తము మీద ఆధారపడిన ప్రాయశ్చిత్త వ్యవస్థ క్రీస్తు రక్తము యొక్క ప్రాయశ్చిత్త బలి మీద ఆధారపడే క్రైస్తవ వ్యవస్థకు భర్తీ చేయబడినది. అది ఎద్దుల మరియు మేకల రక్తము కాదు, మన పాపములను తీసివేసే యేసు యొక్క రక్తము!

అయితే, బలులు అర్పించుట అనే అంశము క్రొత్త నిబంధనలో అలాగే పాత నిబంధనలో కనబడుతుంది. క్రైస్తవులు బలులు అర్పించడానికి కూడా. మనము ఏమి బలులను అర్పించాలి? మనము మన దేవునికి ఏమి ఇవ్వాలి?

*మన దేహములు సజీవయాగములై ఉన్నవి.* క్రొత్త నిబంధన మన శరీరములు కోరుతుంది. కాబట్టి సహోదరులారా, "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకోనుచున్నాను, ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా. 12:1) అని పౌలు రాస్తున్నాడు. పశువుల యొక్క దేహములను అర్పించుటకు బదులు, దేవునికి మనము మన సొంత శరీరములను అర్పించవలెను. చనిపోయిన పశువుల యొక్క అవయవములను అర్పించుటకు బదులు, మనము సజీవ యాగముగా శరీరములను ఇవ్వాలి. దహనబలి యొక్క బలిపీఠంపై చనిపోయిన పశువు యొక్క భాగములను మనము బలిగా ఇయ్యకూడదు; నేడు, మనమేమైయున్నమో -

దానిలోనుండి సజీవ బలిని - మన ప్రభువుకు ఇయ్యవలెను!

తన ఉపదేశము ద్వార పౌలు ఏమనుకుంటున్నాడు? రోమీయులకు 12 యొక్క మిగతా భాగము తన సవాలును వివరించుటకు సహాయపడుతుంది. సజీవ యాగముగా మన శరీరములను అర్పించుటకు, మనము లోకమునకు అనుగుణంగా ఉండుట తిరస్కరించాలి (రోమా. 12:2). దేవుని యొక్క సేవలో మన వరములను ఉపయోగించవలెను (రోమా. 12:3-8) మరియు తరువాత వచనాలలో వివరించిన విధంగా సద్గుణాలను ప్రదర్శించుట ద్వారా మన రెమ కలిగిన జీవితాలను జీవించాలి (రోమా. 12:9-16). మనము దుష్టత్వమునకు దుష్టత్వమును తిరిగి చెల్లించకూడదు; బదులు, అందరితో సమాధానముగా జీవించవలెను మరియు చెడుకు మంచిని తిరిగి ఇయ్యవలెను (రోమా. 12:17-21). మన శరీరాలను దేవునికి బలిగా అర్పించుట, అనునది మరియొక పదంలో చెప్పాలంటే, మన సంబంధాలన్నిటిలో ఒక విశ్వసనీయమైన క్రైస్తవ జీవితాలు జీవించుటకు మనము ఉత్తమమైనది చేయవలెనని కోరుతుంది.

*మన ప్రార్థనలు ధూపము వలె నుండవలెను.* మన స్వరములను దేవునికి ప్రార్థించుటలో మనం ఉపయోగించినప్పుడు, ఆయనకిచ్చే బలులుగా మన ప్రార్థనలు పరిగణించబడును. ప్రకటన 5:8లో, మనం ఇలా చదువుతాము, "ఆయన దానిని తీసికొనినప్పుడు ఆ నాలుగుజీవులను, వీణలను, ధూప ద్రవ్యములతో నిండిన సువర్ణపాత్రలను పట్టుకొనియున్న ఆ యిరువదినలుగురు పెద్దలును, ఆ గొర్రెపిల్ల యెదుట సాగిలపడిరి. ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు." "పరిశుద్ధుల ప్రార్థనలు" "ధూపముగా" సూచింపబడినవి. పాతనిబంధనలో, ధూప బలిపీఠంపై యాజకులచే యెహోవాకు ధూపములు అర్పించబడేవి మరియు దహనబలి బలిపీఠంపై కూడా ఇతర అర్పణలు చేర్చబడినాయి. అందువలన, యెహోవాకు అర్పించిన బలిగా, దీనిని ఆలోచించవచ్చు. మన ప్రార్థనలు ధూపమువలె నున్నవని ఈ వాక్యభాగం సూచిస్తుంది - నిస్సందేహముగా, ఆయనను ఇష్టపరిచే ఇంపైన సువాసనను అందించే దేవుని అర్పణలుగా సూచించబడ్డాయి. మన ప్రార్థనలు దేవునికి ధూపముగా ఉన్నవని జ్ఞాపకము చేసుకుంటూ, మనం తరచూ ప్రార్థిద్దాము మరియు ఎడతెగక ప్రార్థన చేద్దాము.

*మన పాటలు స్తుతియాగముగా ఉండవలెను.* దేవుని స్తుతించుటలో మన స్వరములను ఉపయోగించుట అనునది మనకు అవసరమైయున్నది. హెబ్రీయులకు 13:15 ఇలాగు చెప్పుచున్నది, "కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదుము." ఆయన స్తుతులను పాడుటకు మన స్వరములను ఉపయోగించినట్లైతే మన పెదవులను ఆయనకు ఎలా అంకితం చేయగలమో అనుదాని గూర్చి ఈ వాక్యభాగం బోధిస్తుంది. మరలా, ఆయన మందిరములో, ఆయన సంఘములో మనము దేవుని ఆరాధించుటకు వచ్చునప్పుడు, బలిపీఠం కొరకు మనం పశువులను తీసుకునిరాము. బదులుగా, దేవునికి స్తుతి పాడుటకు ఉపయోగించుట కొరకు మనము మన స్వరములను తెస్తాము! పాతనిబంధనలో బలుల యొక్క సువాసనను దేవుడు ఎలా ఇష్టపడేవాడో, మన హృదయపూర్వకమైన స్తుతి కూడా ఆయన చెవులకు మంచిగా ఉంటుంది.

ఈ సందర్భములో, దేవున్ని ఇష్టపెట్టిన వివిధమైన బలులను గూర్చి మనకు మనం గుర్తుచేసుకోవాలి. పాతనిబంధన కాలాలలో, దేవుడు ఉత్తమమైనదానిని కోరుకునేవాడు. దేవుడు ఇంకను ఆయనకు మన అత్యంత శ్రేష్టమైనది చేయాలని కోరుతున్నాడని మనం నిశ్చయత కలిగియుండవచ్చు. మనము సంపూర్ణముగా పాడలేకపోవచ్చు, కానీ మనం ఎంత మంచిగా పాడగలమో అలా పాడాలి. సమాజంగా పడుట అనునది ఒక వృత్తిపరమైన గాయక బృందం వలె అందమైనది కాకపోవచ్చు, కానీ మనం ఎంత మంచిగా పాడగలమో అలా చేయాలి. మనము ఆయనకు పాడినప్పుడు దేవుడు ఉత్తమమైనదానిని కోరును మరియు ఆయన దానికి అర్హుడు.

*మన మంచి పనులు సేవా యాగములై యుండవలెను.* ధర్మ కార్యములను దేవునికి మనము యాగముగా ఇయ్యవలెను. హెబ్రీ. 13:16 15వ వచనములో చెప్పిన యాగము యొక్క అంశమును కొనసాగిస్తుంది: "ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి, అట్టి యాగములు దేవుని కిష్టమైనవి." ప్రేరేపణ కలిగిన రచయితలు క్రొత్తనిబంధనలో క్రైస్తవులు ఇతరులకు మంచి చేయాలని కొన్ని చోట్ల నొక్కి చెప్పారు. లోకపరమైన మంచి పనులు మన తోటి సహోదరులతో మనం పంచుకొనవలెను. "కాబట్టి మనకు సమయము దొరికినకొలది అందరియెడలను . . . మేలు చేయుదము" అని పౌలు చెప్పెను (గలతీ. 6:10). మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరుచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి అని యేసు మనకు ఆజ్ఞాపించెను (మత్తయి 5:16). మనం కృపచేత రక్షించబడి మరియు "సత్క్రియలుచేయుటకై మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడియున్నాము" అని పౌలు వ్రాసెను (ఎఫెసీ. 2:8-10). పవిత్రమును నిష్కళంకమైన భక్తి అనునది దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి ఇబ్బందులలో పరామర్శించుట అనుదానితో కూడుకొనియుంటుంది అని యాకోబు సూచించెను (యాకోబు 1:27). తీర్పును గూర్చి యేసు వివరించినప్పుడు, వారి మంచి పనుల వలన జనులు తీర్పుపొందుదురు అని యేసు చెప్పెను (లేదా మంచి పనులు చేయుటలో వారి విఫలతకు తీర్పుపొందుదురు; మత్తయి 25:31-46). అందువలన, దేవుడు మనలను మంచి పనులు చేయాలని కోరుకుంటున్నాడు అని వినుటలో ఆశ్చర్యము లేదు.

అయితే, ఆశ్చర్యం ఏమిటంటే, మన మంచి పనులు మరియు పంచుకొనే చర్యలు అనునవి "బలులుగా" సూచింపబడుట అనునదియే. పాతనిబంధనలో దేవునికి బలులు అర్పించేవారు. మనం మంచి క్రియలు చేయునప్పుడు, ధర్మశాస్త్రం క్రింద ప్రజలు చేసిన అదే విధంగా, మనము వాస్తవముగా దేవునికి బలులు అర్పించుచున్నాము. బలి అర్పించబడిన పశువుల యొక్క మాంసము చివరకు యాజకులు లేదా ఆరాధికుడు తినినప్పటికి, అవి దేవునికి అర్పించబడినవి అని సూచింపబడినాయి. మరియొక వ్యక్తికి తినుటకు లేదా ధరించుకొనుటకు ఏదైనా ఇచ్చినయెడల వాడు వాస్తవముగా అతనికి భోజనము పెట్టుచున్నాడు లేదా వస్త్రము ధరింపజేయుచున్నాడని యేసు బహుశా అందుకే చెప్పియుండవచ్చు (మత్తయి 25:35, 36, 40). ఇతరులకు సహాయము చేయుటకు లేదా చేయకపోవుటకు, ఇతరులతో పంచుకొనుటకు, లేదా ఒకరికి మంచి చేయుటకు గల ఎంపికలను మనం ఎదుర్కొన్నప్పుడు మనం ఈ సత్యాన్ని జ్ఞాపకము చేసికొనవలెను. బహుశా మనం మంచి విషయం చేయాలనే నిర్ణయం తీసుకొనుటకు

ఇది సహాయపడవచ్చు. మంచి పనుల యొక్క యాగమును దేవుడు ఇష్టపడుట మాత్రమే కాదు, గాని తోటి మనిషికి మంచి చేయుట అనునది దేవునికి స్వయముగా బలిని అర్పించుట అనునదియే.

*మన సహకారము ఇంపైన సువాసనగా ఉండాలి.* సువార్తను ప్రకటించుటకు మనము ఆర్థికంగా సహాయపడితే, మనము మన ధనమును దేవునికి అర్పించుచున్నాము. ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక చివరిలో, పౌలు ఈ విధముగా వ్రాసెను, "నాకు సమస్తమును సమృద్ధిగా కలిగియున్నది. మీరు పంపిన వస్తువులు ఎపఫ్రొదితువలన పుచ్చుకొని యేమియు తక్కువలేక యున్నాను; అవి మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమైన ఇష్టమునైన యాగమునై యున్నవి" (ఫిలిప్పీయులకు 4:18). పౌలు అక్కరతలో ఉన్నాడు; కానీ ఫిలిప్పీ సంఘము ఎపఫ్రొదితువలన కొంత సహకరమును పంపి అతని అవసరతలను తీర్చెను. వారి సహకారము మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమైన ఇష్టమునైన యాగము అని పౌలు చెప్పాడు. సువార్తికుడకు సహకారముగా వారు తమ డబ్బును ఇచ్చారు మరియు వారిచ్చినది దేవునికి యాగము అని పౌలు చెప్పాడు!

ఇక్కడ, సువార్త పరిచర్యకు సహకారముగా మరొక అవకాశము ఉంది. ఆత్మలను రక్షించుటకు కేవలము మన బహుమానములు మాత్రమే ఉపయోగపడుట కాదుగానీ అవి దేవునికి ఇష్టమైన యగాముగా కూడా ఉంటాయి! దేవుని పరిచర్య కొరకు మనమిచ్చిన ఏ విధమైన సహకారమైన ఆడ దేవునికి ప్రీతికరమైన యగాముగా ఉంటుందని చెప్పవచ్చును. మనము వారములో మొదటి దినమున ఇచ్చిన, లేదా ఉదాహరణకు ప్రజలను బైబిలును అందించుటకు మనమిచ్చిన డబ్బైనా సరే అది నిజము.

నీ డబ్బును నీవు అర్థవంతముగా ఉపయోగించాలని ఆశపడుచున్నావా? అయితే దేవునికిమ్ము! ఆయన సంఘము కొరకు నీవు దేవునికిచ్చు డబ్బు "మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమైన ఇష్టమునైన యాగముగా" ఉంటుంది!

*మన జీవితములు మరణము వరకు నమ్మకముగా ఉండాలి.* మనము పిలువబడితే, దేవుని కొరకు మరియు ఆయన ప్రజల కొరకు మనము మరణిస్తూ మన జీవితములను ఆయనకు అప్పగించాలని దేవుడు కోరుచున్నాడు. హతసాక్షి మరణము దేవునికి యాగము అని ఏ లేఖనము స్పష్టముగా తెలియజేయనప్పటికీ[19], మన జీవితములను క్రీస్తుకు అర్పించాలని అనేక లేఖనములు చెబుతున్నాయి. అపొస్తలుడైన యోహాను ఈ విధముగా వ్రాసెను, "ఆయన మన నిమిత్తము తన ప్రాణముపెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. *మనముకూడ సహోదరులనిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమై యున్నాను"* (1 యోహాను 3:16; వక్కాణం చేర్చబడెను). "నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును" (మత్తయి 16:25) అని యేసు చెప్పినప్పుడు, ఆయన కొరకు ప్రాణమును అర్పించువారు ఉన్నారు మరియు అలా చేయుట ద్వార వారు దీవించబడుదురు అని ఆయన చెప్పుచున్నాడు . . . తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు అని ఆయన లూకా 14:26లో చెప్పెను. మరో మాటల్లో, క్రైస్తవుడు తన ప్రాణమును యెహోవాను ప్రేమించుటకంటే తక్కువఆ

ప్రేమించుకోవాలి. అతడు అలా చేస్తే, క్రీస్తు కొరకు మరియు ఆయన సంఘము కొరకు అతడు హతసాక్షిగా మారగలడు. "మరణమువరకు నమ్మకముగా ఉండుము" అని యోహాను చెప్పినప్పుడు (ప్రకటన 2:10), మనము జీవించినంతకాలము మాత్రమే నమ్మకముగా ఉండడం కాదుగానీ ఆ నమ్మకము వలన మరణము సంభవించిన నమ్మకముగా ఉండాలని ఆయన భావన. మొదటి శతాబ్దపు క్రైస్తవులు ఈ సవాలును అంగీకరించారు. క్రీస్తు కొరకు చనిపోవుటకు సిద్ధమేనని పౌలు చెప్పాడు. అపొస్తలుల కార్యములలో, క్రీస్తుకొరకు స్తెఫను మరియు ఫిలిప్పు హతసాక్ష్యులైరి (అపొ. 7:58-60; 12:1, 2). ఇంకా చాలామంది అలాగే అయ్యారు. మొదటి మూడు శతాబ్దాల సంఘ చరిత్ర హతసాక్ష్యుల రక్తముతో నిండిన పేజీలలో చెప్పబడింది.

"తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటే ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" అని యేసు చెప్పెను (యోహాను 15:13). అందరూ అంగీకరించు సత్యమును ఆయన చెప్పెను. తమ స్నేహితులను రక్షించుటకు యుద్ధములో తమ ప్రాణములర్పించిన గొప్ప యోధుల యొక్క కథలను బట్టి మనము పప్రేరణ చెందుతాము. అలా చేయుటకు వారిని పురికొల్పిన ఆ ప్రేమ మరియు సమర్పణయే మనకు అవసరం, ఎందుకనగా క్రీస్తు కొరకు మన జీవితములను అర్పించుటకు - మన జీవితములను ఇచ్చుట కొరకు మనం పిలువబడ్డాము, మానవులకు తెలిసిన గొప్ప సత్యము ఇది.

క్రీస్తు కొరకు నీ జీవితమును సమర్పించుటకు, ఆయన కొరకు మరియు ఆయన ప్రజల కొరకు మరణించి నీ జీవితమును ఆయనకిచ్చుటకు నీవు ఇష్టపడుచున్నావా? నీవు క్రీస్తు కొరకు చనిపోగలవా లేదా తెలుసుకొనుటకు ఒక మార్గం ఉంది: ప్రతిరోజు ఆయన కొరకు జీవించాలి. క్రీస్తు కొరకు జీవించనివారు ఖచ్చితంగా ఆయన కొరకు మరణించలేరు.

## ముగింపు

దేవుని పరిశుద్ధ జనాంగముగా ఉండాలంటే, ఇశ్రాయేలీయులు లోకము నుండి తమనుతాము వేరుచేసుకొని దేవునికి సమర్పించుకోవాలి మరియు మనము కూడా. వారు రక్తము ద్వార శుద్ధీకరించబడాలి మరియు మనము కూడా. సమూహములో నుండి పవిత్రతను తొలగించాలి మరియు లోక పాపముల నుండి మనము తప్పించుకోవాలి. దేవుడైన యెహోవాను ఆరాధించు సమాజముగా ఉండాలి మరియు మనము కూడా. తదుపరి, దేవునికి అర్పణలను అర్పించుటవలన ఆయనకు సమర్పించుకొనిన ప్రజల వలె మనము కూడా ఉండాలి!

చాలమంది ఈ రోజు, "నీవు పొందగలిగినవన్నియు పొందాలి, నీవు ఉంచుకోవాలనుకొనినవన్నియు ఉంచుకొనుము, మరియు నీవు ఆనందించగలిగినంత వరకు ఆనందించు" అని చెబుతారు. క్రైస్తవులు జీవితమును చూడాలి. "ఇచ్చుట" అను అంశమును హత్తుకోవాలి. క్రైస్తవులు జంతువులను అర్పించవలసిన అవసరము లేదు, కాని మన శరీరములను, మన స్వరమును, మన సత్కార్యములను, మన ధనమును మరియు అవసరమైతే మన జీవితములను అర్పించాలి.

ఆరాధనకు మరియు సేవకు సంబంధించి దేవుడు, "నేను దానినుండి ఏ విధముగా లబ్ధిపొందుతున్నాను?" అని దేవుడు అడుగవచ్చు. బదులుగా "నేను దేవునికి ఇచ్చి ఇతరులకు ఏ విధముగా సహాయపడవచ్చు?" అని మనము ప్రశ్నించుకొందాము?

Coy D. Roper

---

సూచనలు

[1]ఇతరులు ఈ మాంసమును తినినప్పటికీ, అది "దానిని ప్రాయశ్చిత్తము చేయు" యాజకునికే చెందుతుంది (7:7); మొదట ఆయన తినే హక్కు ఆయనకు ఉంది. [2]ఈ వచనములలోని ఒక్కాణం "యాజకుల యొక్క అవసరతలను తీర్చుట" అనునది ఆరాధనలో మరియు ధర్మశాస్త్రమును ప్రజలకు బోధించాలను (నెహెమ్యా 13:10-11) బాధ్యతలపై యాజకులకున్న దృష్టిని తొలగించెనని Jay Sklar చెప్పాడు. (Jay Sklar, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 2014], 133.) [3]Eugene E. Carpenter, "Sacrifices and Offerings in the OT," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 4:268. [4]"ఆ అర్పణములలోని ప్రతిదానిలో" (7:14) అను వాక్యము ఇతర సంస్కరణలులో ఈ విధముగా అనువదించబడెను: "ప్రతి అర్పణలోని ఒక కేకు" (NRSV); "ప్రతి అర్పణములలోని ఒక భాగము" (REB); "ఆయన ప్రతి అర్పణములలోనుండి ఒక భాగము అయన ప్రస్తుతించవలెను" (NAB); "ఈ అర్పణములోని కేకులలో ఒకటి అర్పించవలెను" (NJB). [5]"ధాన్యనైవేద్యము" అనునది "యెహోవాకు మరియు యాజకుల కొరకు ప్రత్యేకించబడిన, తీయబడిన, లేదా ఎత్తబడిన అర్పణములోని భాగమును" సూచిస్తుంది ("Heave Offering," in *The Interpreter's Dictionary of the Bible*, ed. George Arthur Buttrick [Nashville: Abingdon Press, 1962], 2:551). [6]Oswald T. Allis, "Leviticus," in *The New Bible Commentary: Revised*, ed. D. Guthrie and J. A. Motyer (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970), 147. Gordon J. Wenham ఈ నిషేధమును గూర్చి ఇతర కారణములను చర్చించెను మాంసము రాత్రంతయు ఉంచుట ద్వార అది "సద్దిపడిపోయి" తినడానికి పనిచేయదు (భౌతిక మరియు సాంప్రదాయ దృష్టిలో కూడా). (Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979], 124.) [7]"హేయమైన విషయము" (שֶׁקֶץ, *షెకేట్స్*), బదులుగా కొన్ని హెబ్రీ తాళప్రతులలో 7:21లో "చెదలు పట్టినది" (שֶׁרֶץ, *షెరెట్స్*) అని ఉంది. [8]"అల్లాడించు బోర అర్పణ" అక్షరార్థంగా "అల్లాడించబడిన అల్లాడించు బోర" అని అర్థం. [9]"అల్లాడించు బోర" పండితులు వాదించు అంశముగా మారెను. תְּנוּפָה (*తెనుపః*) అను పదము దేవునికి అర్పించుకొనునట్లు అర్పణను ఎత్తుటకు సూచిస్తుంది అని చెప్పి John E. Hartley ముగించెను. (John E. Hartley, *Leviticus*, Word Biblical Commentary, vol. 4 [Dallas: Word Books, 1992], 91-92.) అల్లాడించుటలేదా ఎత్తుట అనేది వేరే రకమైన అర్పణ భాగంగా కాకుండా సమాధాన అర్పణ చేయు వేడుకలో భాగంగా ఉంది. ("Sacrificial Offerings," in *Nelson's Illustrated Bible Dictionary*, ed. Herbert Lockyer, Sr. [Nashville: Thomas Nelson Publishers, 1986], 935.) [10]R. K. Harrison దీనిని "సారంశ వాక్యము" ఒక "colophon"గా పిలచి మరియు ప్రాచీన మెసోపొతమియ డాక్యుమెంట్లలోని వాక్యములతో పోల్చెను. ఈ "colophon" లేవీయకాండము క్రీ.పూ. రెండవ సహస్రాబ్ది తేదీ ఉండాలి ఇది పంచ గ్రంథముల యొక్క మోషే రచనను అందిస్తుంది అని ఇది మనకు రుజువును ఇస్తుంది. (R. K. Harrison,

*Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 84-87.)

[11]స్పష్టమైనటువంటి ఈ వైరుధ్యమును గూర్చి Baruch A. Levine ఈ విధముగా వ్రాసాడు, ఈ వచనములో పేర్కొనబడిన ఇతర సమర్పణల వివరణలు ఉన్నప్పటికీ "యాజకుల అభిషేకమును గూర్చి ఎటువంటి వివరణ లేదు. అధ్యాయములు 6-7లోగల సాధ్యమైనటువంటి విషయమేమనగా ప్రధాన యాజకుని ద్వార అర్పించబడిన *minhah* హోలోకాస్ట్ మరియు 6:12-16లో చెప్పబడినది [English: 6:19-23]" (Baruch A. Levine, *Leviticus*, The JPS Torah Commentary [Philadelphia: Jewish Publication Society, 1989], 47). [12]James Burton Coffman, *Commentary on Leviticus and Numbers* (Abilene, Tex.: ACU Press, 1987), 56. [13]నోవహు వరదలు తరువాత "దహనబలులను అర్పించెను" (ఆది. 8:20); దహన బలిగా తన కుమారునిని అర్పించుమని దేవుడు అబ్రాహాముతో చెప్పెను (ఆది. 22:2); తమ దేవునిని ఆరాధించుటకు ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోతో చెప్పినప్పుడు మోషే "దహనబలులను" గూర్చి మాట్లాడెను (నిర్గమ. 10:25); "దహనబలులు" మరియు "సమాధాన బలులు" అర్పించబడు బలిపీఠములను గూర్చి ధర్మశాస్త్రము బోధించెను (నిర్గమ. 20:24); మోషే ప్రజలకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రమును చెప్పినప్పుడు "యౌవ్వనస్తులు" "దహనబలులను అర్పించిరి" మరియు "సమాధాన అర్పణగా కోడెలను అర్పించిరి" (నిర్గమ. 24:5). [14]వాక్యభాగము ఐదు విధములైనటువంటి బలులను గూర్చి చర్చిస్తుంది దహనబలులు, ధాన్యనైవేద్యము, సమాధాన అర్పణ, పాపపరిహారార్థబలి, మరియు అపరాధ పరిహారార్థబలులు. కొద్దిగా వేరే విధముగా అధ్యయములు 6 మరియు 7 ఈ ఐదు బలులను గూర్చి అదనపు వివరణను ఇస్తుంది: దహనబలులు (6:8-13), ధాన్యనైవేద్యము (6:14-23), పాపపరిహారార్థబలి (6:24-30), అపరాధ పరిహారార్థబలి (7:1-7), మరియు సమాధాన అర్పణలు (7:11-36). మొదటి భాగములో అర్పించువాడు అర్పణను తెచ్చినప్పుడు ఏమి చేయాలి అనుదానిని ఒత్తి చెప్తున్నట్లు కనిపిస్తుంది; రెండవ భాగములో యాజకుడు ఏమి చేయాలి మరి ప్రత్యేకముగా అర్పణ నుండి వారు ఏమి పొందుకోవాలని అనుదానిని ఒత్తి చెప్తుంది. [15]స్పష్టంగా, వాక్యభాగము మరొక విధమైన అర్పణను కూడా చెప్తుంది: "ప్రతిష్ఠితార్పణ" (7:37). ఈ విధమైన అర్పణకు హెచ్చరికలు 6:19-23లో కనిపిస్తాయి మరియు ప్రత్యక్షగుడారములో సేవ చేయుటకు అహరోను మరియు అతని కుమారులు అభిషేకించబడిన సందర్భంలో అన్వయించబడుతుంది (అధ్యా. 8; 9). నూతన యాజకులు అభిషేకించబడినప్పుడు ఈ నియమాలను పాటించవలసి ఉంటుంది. [16]సమాధాన అర్పణలకు సంబంధించి, లేవీయకాండము 19:5-8 చూడండి. [17]పాపపరిహారార్థ అర్పణకు మరియు అపరాద పరిహారార్థ అర్పణకు మధ్య వ్యత్యాసము మరియు మూడు ముందు ఉన్నటువంటి అర్పణలకు వ్యత్యాసము ఏమనగా మొదటి మూడు అర్పణలకు సంబంధించిన హెచ్చరికలు "*నీవు ఈ విధమైన అర్పణను అర్పించినట్లైతే . . .*" అనుదానితో మొదలౌతుంది మరియు పాప మరియు అపరాద పరిహారార్థబలు లు మాత్రం "పాపము చేసినట్లైతే, నీవు ఈ విధమైన అర్పణను *అర్పించవలెను* అని చెప్పబడుతుంది. మొదటి మూడు విధములైన అర్పణలు స్వచ్ఛంద అర్పణలు (అరాధికుడు అర్పించాలి అనుకొనినప్పుడు అర్పించవచ్చును), కానీ మిగతా రెండు మాత్రము అర్పించవలసినదే. ఒకడు క్షమించబడాలంటే, వీటిలో ఒకదానిని అర్పణగా తీసుకొనిరావాలసిందే. [18]ఉదాహరణకు, పాపమునకు అపరాధపరిహారార్థబలిని అర్పించవలయును, లేవీయకాండము 19:20-22 చూడండి. [19]అయితే, ప్రకటన గ్రంథము 6:9లోని ఊహ చిత్రము ఈ ఆలోచనను సూచిస్తుంది. David L. Roper ఈ విధముగా వ్రాసెను, హతసాక్ష్యులు బలిపీఠము క్రింది ఉన్నారను సత్యము ప్రాముఖ్యమైనది ఎందుకనగా వారి రక్తము దేవునికి అర్పణగా పోయబడెను (David L. Roper, *Revelation 1-11*, Truth for Today Commentary [Searcy, Ark.: Resource Publications, 2002], 259).